ప్రజాశక్తి
శనివారం 11 మే 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

దేశ భవిష్యత్తుకు ఈ ఎన్నికలు కీలకం

- నిరుద్యోగం పెరుగుదల ఆందోళనకరం
- అంబాని,ఆదానికే వికసిత్ భారత్
- ఎన్నికల ప్రచార సభలో డి.రాజా, సీతారాం ఏచూరి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజ్యాంగాన్ని రద్దు చేయాలని యత్నిస్తున్న బిజెపికి ఈ ఎన్నికల ద్వారా గట్టిగా బుద్ధి చెప్పాలని సిపిఐ, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శులు డి.రాజా, సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. ఇండియా వేదిక బలపరచిన గుంటూరు పార్లమెంట్ స్థానం సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి విజయాన్ని కాంక్షిస్తూ గుంటూరు విజయటాకీస్ ప్రాంగణంలో శుక్రవారం బహిరంగ సభ నిర్వహించారు. సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. డి.రాజా మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, ఫెడరలిజంపై దాడి జరుగుతోందన్నారు. మోడీ చెబుతున్న సబ్‌కా సాత్... సబ్‌కా వికాస్ కేవలం అంబానీ, అదానీలకే పరిమితమైందని, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో వికాస్ కనిపించడం లేదని, కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు కష్టాల్లో ఉన్నా మోదీ కనబడటం లేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌లకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ విధానాల కారణంగా ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత పేదలుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాఖ్య స్ఫూర్తికి నష్టం కలిగేలా పాలన ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఇచ్చిన ఏ ▶ 2లో

కూటమి గెలిస్తే పథకాలు ఉండవు

- ఫ్యాన్ వస్తేనే సంక్షేమం కొనసాగింపు
- మోడీ సభలో ముస్లిమ్ రిజర్వేషన్‌ను చంద్రబాబు ప్రస్తావించగలరా?
- ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

వార్త మెయిన్‌లో

చెత్తబుట్టలోకి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

- బ్రహ్మారెడ్డిని గెలిపిస్తే కుప్పంతో సమానంగా మాచర్లను అభివృద్ధి చేస్తాం
- టిడిపి అధినేత చంద్రబాబు
- మాచర్ల సభకు హాజరు కాలేకపోయినా వీడియో ద్వారా ప్రసంగం

ప్రజాశక్తి - మాచర్ల

ప్రజల ఆస్తులను దోచుకునే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం చేపట్టగానే చించి చెత్త బుట్టలో వేస్తానని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. మాచర్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచార సభకు హాజరవ్వాల్సిన ఆయన అనివార్య కారణాల వల్ల రాలేకపోయారు. అయితే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలతో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచకపాలన నడుస్తోందని, ఓటుద్వారా దీనికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా మూకుమ్మడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఓటేసి ఆయన్ను ఇంటికి సాగనంపాలన్నారు. కూటమి అధికారంలోకి రాగనే మహిళలకు ఉచితంగా ఆర్‌టిసి బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామని చెప్పారు. పెన్షన్‌ను రూ.4వేలకు పెంచి ఏప్రిల్ నుండి అమలు చేస్తామన్నారు. పేదలందర్నీ ధనవంతుల్ని చేస్తామని, వాలంటీర్లకు నెలకు రూ.10 వేలు ఇస్తామని చెప్పారు. మాచర్ల ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మారెడ్డిని, నర్సరావుపేట ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయులను గెలిపించాలని కోరారు. బ్రహ్మారెడ్డిని గెలిపిస్తే తన సొంత నియోజకవర్గమైన కుప్పంతో సమానంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగుతోందన్నారు. మద్యం, గ్రానైట్, ▶ 2లో

నేటితో ప్రచారం సమాప్తం

- భారీగా మద్యం, డబ్బు పంపిణీ
- ఆఖరి ప్రయత్నంగా ఓటర్లకు గాలం
- పెదకూరపాడులో అత్యధిక ధర
- ఓటుకు రూ.5 వేలు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ఐదు గంటలకు ముగియనుంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తుది విడత ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకూ వెళ్లని ప్రాంతాలకు వెళ్తున్నారు. తమ అనుచరుల ద్వారా ఇంటింటి ప్రచారం ఉధృతంగా కొనసాగిస్తున్నారు. ఒకవైపు తుది ప్రచారంలో తలమునకలు అవుతూనే మరోవైపు అభ్యర్థులు తమ అనుచరులు, వారి బంధుగణం ద్వారా డబ్బు పంపిణీ వేగిరపర్చారు. ఎన్ని చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా అన్ని గ్రామాలకు డబ్బు, మద్యం తరలిపోతోంది. జిల్లా, డివిజన్, నియోజకవర్గ కేంద్రాల నుంచి ముఖ్యమైన గ్రామాలకు ఇప్పటికే డబ్బు, మద్యం తరలించారు.

టిడిపి, వైసిపి అభ్యర్థులు పోటాపోటీగా డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నారు. ఎన్నికలకు ▶ 2లో

గెలిస్తే చట్టసభల్లోనూ పోరాటం

- వేల మందికి గూడు సమకూర్చిన ఘన చరిత్ర సిపిఎంది
- మంగళగిరి సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు
- ఉండవల్లిలో రోడ్‌షోతో ప్రచారం
- స్థానికుల నుండి ఘనస్వాగతం

2 లో

ఆత్మకూరులో ఊలు దండతో జొన్నాకు మద్దతు తెలుపుతున్న చేనేత కార్మికుడు

అంతిమయాత్ర

మా నాన్నగారు
శ్రీ యర్రం కోటేశ్వరరావు గారు
గురువారం ది. 9-05-2024
పరమపదించారని
తెలియజేయుటకు చింతిస్తూ...
వారి ఆత్మకు శాంతి చేకూరాలని
కోరుకుంటూ...

శ్రీ యర్రం కోటేశ్వరరావు గారు
BA., LLB
పార్క్ ఏరియా, సత్తెనపల్లి

కుమారుడు :
యర్రం విజయకుమార్
మరియు కుటుంబ సభ్యులు
సత్తెనపల్లి. ఫోన్ : 96500 11713

అంత్యక్రియలు : ఈ రోజు శనివారం (11-05-2024) ఉదయం 11 గంటలకు పార్క్ ఏరియు, సత్తెనపల్లిలోని మా స్వగృహము నుండి అంత్యక్రియలు కార్యక్రమం జరుగును అని తెలియజేస్తున్నాము.

అరవిందబాబు సమక్షంలో టిడిపిలో చేరిన దాసరి శ్రీనివాసరావు

వైసిపిని వీడిన పమిడిమర్రు సర్పంచ్ కుటుంబం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రి జగన్ ప్రతి సభలోనూ ' నా ఎస్సీ, నాఎస్టీ, నా బిసి' అంటున్నారని, నరసరావుపేటలో మాత్రం ఎమ్మెల్యే సొంత సామాజక వర్గానికి చెందిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ నిరంకుశ వైఖరి తీరు నచ్చక వైసిపిని వీడుతున్నట్లు నరసరావుపేట మండలం పమిడిమర్రు గ్రామ సర్పంచ్ దాసరి సుధారాణి శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల వరకు శ్రీనివాసరావు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి దగ్గరగా ఉంటూనే ఎమ్మెల్యే వ్యవహార శైలితో అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పవిడివరానికి వచ్చిన టిడిపి ఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సమక్షంలో దాసరి శ్రీనివాసరావు తన అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేనిఫెస్టోను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. అదేవిధంగా ఎస్.ఆర్.కె.టి కాలని, పెద్దరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన పలువురు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. నరసరావుపేటలో 12 వార్డుకు చెందిన 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి.

నేటితో ప్రచారం సమాప్తం

(మొదటి పేజీ తరువాయి)

ముందుగానే నగదు, మద్యం నిల్వలు సిద్ధం చేసుకున్న అభ్యర్థులు వారి అనుచరగణం ద్వారా గ్రామాలకు చేరవేశారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో తమకు అనుకూలంగా ఉన్న వ్యాపారులు, బంధువుల నివాసాలకు మద్యం, డబ్బు తరలిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఓటుకు రూ.3 వేల వరకు ఇస్తున్నారని తెలిసింది. పెదకూరపాడులో రెండు పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం ఓటుకు రూ.5 వేల వరకు ఇస్తున్నారు. రెండురోజుల క్రితం పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం రూ.7వేల వరకు ఇచ్చారని సమాచారం. కొన్నిచోట్ల రూ.వెయ్యి నుంచి రూ.2వేలు ఇస్తున్నారు. మంగళగిరిలో రూ.3 వేలు ఇస్తున్నారు.

మంగళగిరి, పొన్నూరు, తెనాలి, గుంటూరు పశ్చిమ, మాచర్ల, గురజాల, నర్సరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాల్లో డబ్బు, మద్యం పంపిణీ ఎక్కువగా జరుగుతోంది. నియోజకవర్గాల్లో వివిధ సామాజిక వర్గాల గ్రూపు నాయకుల ద్వారా ఈ పంపిణీని ప్రారంభించారు. కొంత మంది అభ్యర్థులు ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే డబ్బు,మద్యం పంపిణీ చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రభావం చూపగలిగిన వారిని వివిధ రూపాల్లో ఆకట్టుకుంటున్నారు. కొన్ని చోట్ల టిడిపి వారు ఓటుకు రూ.2 వేల నుంచి మూడు వేలు పంపిణీ చేస్తుండగా వైసిపి అభ్యర్థులతరుపున రూ.వెయ్యి నుంచి రూ.2 వేల వరకూ పంపిణీ చేస్తున్నారు. కొంతమందికి గృహోపకరణాలకు సంబంధించిన కూపన్లు అందిస్తున్నారు. జిల్లాలో మంగళగిరి, వినుకొండ, పెదకూరపాడు, తెనాలి, గుంటూరు పశ్చిమ, చిలకలూరిపేట, గురజాల, నియోజకవర్గాల్లో ప్రలోభాల పర్వం ఎక్కువగా ఉంది. ప్రచారం ముగింపు దశకు చేరుకోవడంతో శుక్రవారం పలు ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించగా శనివారం చివరిగా అన్ని మండలాలు, పట్టణాల్లో భారీగా ర్యాలీల నిర్వహణకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మార్చి 16న ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటి నుండి ప్రచారం చేస్తున్నా గతనెల 29న నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన తరువాత ప్రచారం మరింత ఊపందుఉని గత వారం రోజులుగా పతాక స్థాయికి చేరింది.

గెలిస్తే చట్టసభల్లోనూ పోరాటం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు శుక్రవారం రాత్రి ఉండవల్లిలో రోడ్ షో ద్వారా ప్రచారం చేపట్టారు. ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. తీన్‌మార్ డప్పులు... ప్రజా నాట్య మండలి కళాకారుల ప్రదర్శనలతో ప్రచారం ఉత్సాహంగా సాగింది. సుందరయ్య చౌక్, రామా లయం, అమరారెడ్డి నగర్, దళితపేట, బాపనయ్యనగర్ ప్రాంతాల్లో జరిగిన రోడ్‌షోలో శివశంకర రావుకు స్థానికులు పూలమాలలు, హారతులతో స్వాగతం పలకడంతోపాటు మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వివిధ సెంటర్లలో జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజక వర్గంలో ఓటు అడిగే హక్కు వామపక్షాలకే ఉందన్నారు. ఉండ వల్లిలో బాపనయ్య నగర్, అమరారెడ్డినగర్ ప్రాంతాల్లో ఇళ్లు వేయించిన చరిత్ర సిపిఎందని చెప్పారు. నియోజకవర్గంలో 20 వేల మందికి పైగా పేదలకు ఇళ్లు వేయించి రూ.కోట్లు లబ్ధి చేకూర్చామన్నారు. తాడేపల్లి ప్రాంతంలోని సంజీవయ్యనగర్, పోలకంపాడు తదితర ప్రాంతాల్లో ఇళ్లు వేయించి పేదలకు పట్టాలు ఇప్పించింది సిపిఎం అని స్పష్టం చేశారు. సిపిఎం మంగళగిరి ఎమ్మెల్యేగా నిమ్మగడ్డ రామ్మోహనరావు ఉన్న సమయంలో అనేక కాలనీలు ఏర్పాటు చేయించడంతో పాటు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడా సిపిఎం అగ్రభాగన ఉందన్నారు.

నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కోసం పోరాడే అభ్య ర్థులను గెలిపించడం ద్వారా చట్టసభ'ల్లోనూ ప్రజా సమస్యలపై పోరాడే అవ కాశం కల్పించాలన్నారు. దేశ భవిష్యత్తు కోసం ఇండియా వేదిక అభ్యర్థులను గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యా రావు, రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఎన్.ఇవ్మానుయేలు రాజు, బి.కోటేశ్వరరావు, పి.గాంధీ, ఒ.రమేష్, ఎం.శ్రీనివాసరెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టడంతో పాటు రాజ్యాంగ వ్యవస్థలను కుప్పకూలుస్తున్న బిజెపి, దాని మద్దతుదారులను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. సుందరయ్య నగర్ వివిధ బజార్లలో మైకు ప్రచారం నిర్వహించగా వివిధ కూడళ్లలో కృష్ణయ్య మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్న బిజెపిని సాగనంపడానికి దేశ ప్రజలు సిద్ధమయ్యా రని చెప్పారు. మణిపూర్, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో మారణకాండకు బిజెపియే బాధ్యత వహించాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు పదేళ్ల మోడీ పాలనలో పూర్తిగా అటకెక్కించారని దుయ్యబట్టారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చివేసి నియంతృత్వ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. బిజెపితో రాష్ట్రంలోని టిడిపి, జనసేన నేరుగా పొత్తు పెట్టుకున్నాయని, వైసిపి లోపాయికారిగా మద్దతు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించా లని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో నాయకులు కె.కరుణాకర రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తుకు ఈ ఎన్నికలు కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క హామీని బిజెపి ప్రభుత్వం నెరవేర్చలేదని, హోదా అమలు చేయలేదని, పోలవరం ప్రాజెక్టు, నిర్వాసితుల సమస్యనూ పరిష్కరించలేదని అన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రత్యక్షంగా, జగన్‌మోహన్‌రెడ్డి పరోక్షంగా బిజెపితో పొత్తు పెట్టుకుని రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఆ పార్టీలను ఓడించాలని, గుంటూరు ఎంపీగా జంగాల అజయ్‌కుమార్‌ను, మంగళగిరిలో జొన్నా శివశంకర్‌ను, మిగతా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సీతారాం ఏచూరి మాట్లాడుతూ ఇండియా వేదిక గెలుపు అనివార్యమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా దేశంలో నిరుద్యోగ శాతం పెరిగిపోయిందని, ఇది సమాజానికి మంచిది కాదని అన్నారు. పెరిగిన ధరల కారణంగా 90 శాతం కుటుంబాలు అప్పులతో బతుకీడుస్తున్నాయని, 100 కోట్ల మంది ప్రజల చేతిలో ఉండాల్సిన సంపద కేవలం 22 మంది గుత్త కోటీశ్వర్ల చేతిలో ఉందని చెప్పారు. వీటిపై మోదీ ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. అమృతకాల్ రావాలంటే మోదీని గద్దెదించాలని, లౌకికవాద ప్రభుత్వాన్ని దేశంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇండియా వేదిక గెలిస్తేనే దేశాన్ని కాపాడుకోలేమని స్పష్టం చేశారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ఓట్లు కొని గద్దెనెక్కాలనే ప్రయత్నం చేస్తున్నారని, రూ.వేల కోట్లు ఉన్నవారు ఎమ్మెల్యే, ఎంపీలుగా చట్టసభలకు వెళితే పేదలు, కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాలు, దళితులు, ముస్లిం మైనారిటీల తరుపున మాట్లాడే వారు ఎవరుంటారని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న మోడి, చంద్రబాబులు 2024లో కలిసి పోటీకి వెళుతున్న మోసాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. దేశంలోనే అత్యంత ధనికుడైన ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌పై సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పోటీ చేయబోతున్నారని, అజయ్‌కుమార్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని చెప్పారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ మాట్లాడుతూ మోడీని చూస్తే చంద్రబాబు వణికిపోతున్నారని, జగన్, చంద్రబాబు ఇద్దరూ మోడీని భుజాలపై మోస్తున్నారని దుయ్యబట్టారు. మాజీ మంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ అంగీకారం తెలిపిందని, దానికి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలైతే రైతులకు ఎంతో మేలన్నారు. గుంటూరు జిల్లాలో అత్యధిక ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారని, వీరందరూ ఆలోచించి ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. తొలుత బీఆర్ స్టేడియం నుంచి బహిరంగ సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వేదికపైకి వక్తలను సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆహ్వానించారు. జంగాల అజయ్‌కుమార్, షేక్ మస్తాన్‌వలి, కాంగ్రెస్ పార్టీ పశ్చిమ అభ్యర్థి డాక్టర్ జాన్‌బాబు, ప్రత్తిపాడు అభ్యర్థి కొరివి వినయ్‌కుమార్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, జాతీయ నాయకులు ఎ.వనజ, రాష్ట్ర నాయకులు కేవీవీ ప్రసాద్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, నగర కార్యదర్శి కె.నళినీకాంత్, ఇప్టా జాతీయ కార్యదర్శి గని, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ, కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, రత్తయ్య పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, మస్తాన్‌వలి తదితరులు

చెత్తబుట్టలోకి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

(మొదటి పేజీ తరువాయి)

భూమి, ఇసుక, గ్యాంబలింగ్ మాఫియాలతో పిన్నెల్లి సోదరులు రూ.వేలకోట్లు సంపాదించారని విమర్శించారు. ఆ డబ్బుతో ప్రజలను కొని తిరిగి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని, అయితే ప్రజల్ని కొనే స్థాయి అతనికి లేదని అన్నారు. డబ్బులతో ఓట్లు కొని గెలవాలనుకోవడం అతని భ్రమేనన్నారు. ఆ డబ్బంతా ప్రజల నుండి సంపాదించినదేనని, ఇస్తే తీసుకోని ఓటు మాత్రం టిడిపికి వేయాలని కోరారు. శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ గతాన్ని మించి అభివృద్ధిని ఈ ప్రాంతంలో చూపిస్తానన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్‌తోపాటు ఇతర తాగునీటి పథకాలను పూర్తి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ టిడిపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఇదిలా ఉండగా చంద్రబాబు సభకు వస్తున్నారని చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు తరలిరాగా వీరిలో మహిళలు, యువత ఎక్కువగా కనిపించారు. కార్యక్రమంలో నాయకులు చిరుమామిళ్ల మధుబాబు, వై.కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, వై.మల్లికార్జునరావు, కె.అనిల్‌కుమార్, కె.దుర్గారావు పాల్గొన్నారు.

13న వేతనంతో కూడిన సెలవు

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజైన సోమవారం షాపులు, హోటళ్లు, సినిమా హాళ్లు, వాణిజ్య సంస్థలలో పని చేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసినట్లు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ ఎస్.శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాజమాన్యాలు ఈ ఆదేశాలను తప్పక పాటించాలని పేర్కొన్నారు. కార్మికులకుగానీ,యాజమాన్యాలకు గానీ సమస్యలుంటే 9492555145 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పొందుగుల చెక్‌పోస్ట్ కీలకం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని పొందుగల వద్ద అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఎస్పీ బిందుమాధవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చాలా కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి పల్నాడు జిల్లాలోకి అక్రమంగా మద్యం, నగదు తదితరాలు అక్రమంగా రవాణా కాకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు.

రూ.21,44,700 నగదు, మద్యం సీజ్

ప్రజాశక్తి-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు శుక్రవారమూ కొనసాగాయి. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో రూ.20 లక్షల నగదు, రూ.31,200 విలువ గల 43.2 లీటర్ల మద్యం, తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.95,500 నగదు, మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రూ.18 వేల విలువ గల 21.6 లీటర్ల మద్యం సీజ్ చేశారు. జిల్లాలో ఇప్పటి వరకూ రూ.3 కోట్ల 85 లక్షల 56 వేల 11 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

ప్రజాశక్తి-పెదకూరపాడు :

తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గ అభి వృద్ధికి కృషి చేస్తానని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. మండలంలోని లగడ పాడులో శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి ఉండా లన్నా, అభివృద్ధి,సంక్షేమం కావాలంటే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. 13వ తేదీన సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు ని, తన ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నెలకుదిటి బుజ్జి,మండల పార్టీ అధ్యక్షులు ఆర్తిమళ్ల రమేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - రాజుపాలెం

రోడ్డు ప్రమాదంలో ఒకు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల వద్ద శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా ప్రతీకలంకకి చెందిన బి.విజయ్ కుమార్ (35) దాచేపల్లిలో ఓ సిమెంట్ ఫ్యాక్టరీ నుండి లారీలో సిమెంట్ బస్తాలు లోడుతో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో రాజుపాలెం కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల వద్దకు వచ్చే సరికి లారీని ఆపి టైర్లలో గాలి ని చెక్ చేస్తున్న అతన్ని వెనుకగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. విజయకుమార్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం తెలుసుకున్న రాజుపాలెం పోలీసులు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ ని అదుపులో తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి వైరు చోరీకి యత్నం ఒకరు అరెస్టు..పరారీలో మరొకరు



ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కాజా పంట పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ ఎట్టకేలకు పట్టుబడ్డాడు. కాజ గ్రామ పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ నిలుపుదల చేసి వాటిలోని రాగి వైర్లను దొంగిలించేందకు యత్నిం చాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక రైతులు , చోరీకి పాల్పడుతున్న వారిని వెంబడించి అందులో ఒకరిని పట్టుకున్నారు. మరొకరు పరారీలో ఉన్నారు. మంగళగిరి రూరల్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. విద్యుత్ శాఖాధికారులు అక్కడకు చేరుకొని వివరాలను సేక రించారు. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు ఇప్పటివరకు 25 కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి రాగి వైర్లను దొంగ లించినట్లు సమాచారం. దొంగిలిం చిన రాగి వైర్లను బయట అమ్ముకుని దొంగలు సొమ్ము చేసుకుంటున్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని ఎస్ఐ వెంకట్రావు చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోని కార్యకలాపాలు రికార్డు అవుతాయని, నిబంధనలను ఎవరు అతిక్రమించిన చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. వివాదాస్పదులైన అన్ని పార్టీల వారినీ ఇప్పటికే బైండోవర్ చేశామని, ఎవరూ గొడవల జోలికి వెళ్లోద్దని సూచించారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు తలెత్తితే సాయుధ బలగాలను రంగంలోకి దించుతామని అన్నారు.

నియోజకవర్గంలో ఏ ఒక్క సమస్యా పరిష్కరించలేదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఏ ముఖం పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేడు చిలకలూరిపేట వస్తున్నారో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని టిడిపి కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.స్థానిక పండరీపురంలోని తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గ సమస్యలను తీరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రిజగన్ ,మంత్రి రజిని అందులో ఏఒక్క సమస్యలు తీర్చ లేదని విమర్శించారు. ఎవరిపైన కేసులు పెట్టాలి, ఎవరిపైకి సిఐడిని పంపాలనే ఆలో చనలు తప్ప ప్రజల బాగోగుల గురించి పట్టించుకోలేదని విమర్శించారు.పథకాలకు డబ్బులున్నా యని బటన్ నొక్కితే ఎందుకు డబ్బు లు పడలేదని ప్రశ్నించారు. ఇలాంట మాయమాటలు చెప్పడం వల్లే జగన్, ప్రజావ్యతిరేకతను మూట కట్టుకున్నారని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని కనీసం కరెంట్ బిల్లు కట్టలేని స్థితిలో ఉన్నారన్నారు. జగన్‌ని నమ్మొద్దని, మరోసారి మోసపోవద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

అచ్చంపేటలో వైసిపి భారీ ర్యాలీ

ప్రజాశక్తి-అచ్చంపేట

మాట్లాడుతున్న నంబూరు శంకరరావు

అచ్చంపేటలో వైసిపి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు సుమారు 500 ద్విచక్ర వాహనాలు, 40 ట్రాక్టర్లు 2000కు పైగా కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు ఆంజనేయ స్వామి విగ్రహం సెంటర్లో మండల ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ. 700 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధికి బాసటగా నిలిచానని అన్నారు. కోట్ల రూపాయలతో అచ్చంపేట మండలంలో వైద్యశాల, పోలీస్ స్టేషన్ కస్తూరిబా జూనియర్ కళాశాల గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులు, గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు ముఖ్యంగా పల్నాడు ఎన్టీఆర్ రెండు జిల్లాలు కలుపుతూ కృష్ణా నదిపై వంతెనకు అనుమతులు తెచ్చామన్నారు. మళ్లీ తనకు అవకాశమిస్తే ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. అచ్చం పేట మండలాన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తానని అన్నారు. జడ్పిటిసి తుమ్మ విజయ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌ఆర్ఐ ల మద్దతు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

భారత సంతతికి చెందిన వైసిపి అభిమాని ఎన్ఆర్ఐ నక్కా మనోహర్ మిత్రబృందం తెనాలి నియోజకవర్గ అసెంబ్లీ వైసిపి అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. బస్సు యాత్ర చేపట్టినట్లు మనోహర్ తెలిపారు. శుక్రువారం శివకుమార్‌ను కలిసి పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భారత సంతతికి చెందిన వైసిపి మద్దతుదారులను స్వయంగా కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నట్లు చెప్పారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 51,030
మిర్చి ఎగుమతి	: 60,876
మిర్చి నిల్వ	: 18,866

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,500 - 17,500
నెం.5	10,000 - 16,000
273	10,500 - 13,000
341	9,000 - 17,000
4884	10,000 - 13,000
	నాన్ ఎసి
తేజ	8,000 - 20,000
బడిగి	10,500 -14,000
దేవనూరు డీలక్స్	9,000 -13,000
తాలుకాయలు	5,000 - 11,000

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

Name and address of candidate: **Jangala Ajay Kumar**

Name of political party: **Communist Party of India**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **General Election- 2024**

*Name of Constituency: **13- Guntur Parliamentary Constituency**

1. Jangala Ajay Kumar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Name of the District	Name of the PS	Cr.No.& Sec of Law	Present Status of the case
1	Guntur District	Lalapet PS	Cr.No.193/2016 U/s 143, 341 r/w 34 IPC	Withdrawn
2		Old Guntur PS	Cr.No.383/2012 U/S 143, 283, 427 r/w 149 IPC	ACQ
3		Nagarampalem PS	Cr.No.184/2016 U/s 188, 143, 341 r/w 34 IPC	UN
4		Nagarampalem PS	Cr.No.252/2018 U/s 188, 143, 341, 353 r/w 149 IPC	UI
5		Nagarampalem PS	Cr.No.105/2021 U/s 188, 143, 341 r/w 34 IPC	UI
6		Arundelpet PS	Cr.No.222/2007 U/s 309 IPC	AD
7		Arundelpet PS	Cr.No.108/2009 U/s 188, 283 IPC	ACQ
8		Arundelpet PS	Cr.No.474/2018 U/s 188, 143, 341 IPC	ACQ
9		Arundelpet PS	Cr.No.703/2020 U/s 188, 269, 270, 283 IPC and Scc.3 E.D Act, 51 D.M Act	U1
10		Arundelpet PS	Cr.No.407/2023 U/Sec 188, 341, 143, 147 r/w 149 IPC	U1
11		Mangalagiri Rural PS	Cr.No.467/2023 U/s 188, 143, 336, 341, 504 r/w 149 IPC	U1
12		Thulluru PS	Cr.No.209/2015 U/s 143, 341, 506 IPC	ACQ
13		Thulluru PS	Cr.No.103/2012 U/s188, 143 341 r/w 149 IPC	U1
14		Thulluru PS	Cr.No.56/2023 U/s 143, 427, 120 r/w 511 IPC and Sec.3 of PDPP Act	U1

The above furnished data belongs to the territorial jurisdiction of Guntur District only.

Jangala Ajay Kumar

13- Guntur Parliamentary Constituency


ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

వికలాంగ ఓటర్లకు అందుబాటులో వీల్‌చైర్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పి డబ్ల్యు డి (పర్సన్ విత్ డిజెబిలిటీ) ఓటర్ల సౌకర్యార్థం పల్నాడు జిల్లాలో 1026 వీల్ చైర్లను అందుబాటులో ఉంచారు. అందులో భాగంగా నరసరావుపేట లోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో భద్రపరిచిన వీల్ చైర్లను జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి వీల్ చైర్ల ఏ పోలింగ్ స్టేషన్లలో అయితే అవసరం ఉంటుందో ఆ పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంచే విధంగా శుక్రవారం చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, బి డబ్ల్యు డి ఓటర్ల నోడల్ అధికారి సునీత, స్వీప్ నోడల్ అధికారి నాగిని, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు రిబ్బన్‌కట్ చేసి వీల్‌చైర్లను కేటాయించిన కలెక్టర్

మాచర్ల నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం

వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణ కొనసాగేనా...?

- నియోజకవర్గంలో 299 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్
- పదిరోజులుగా విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం
- 24 గంటల విద్యుత్ సరఫరా ఉన్న మున్సిపల్ పంప్‌హౌస్‌కూ అంతరాయం
- రెండు రోజులు ఆలస్యంగా నీటి సరఫరా

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గాన్ని అత్యంత సమస్యాత్మకమైన నియోజకవర్గంగా గుర్తించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ పరిధిలోకి తీసుకురావటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాని గత 10 రోజులుగా విద్యుత్ సరఫరాలో గంటల తరబడి అంతరాయం ఏర్పడు తుంది. సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాచర్ల ప్రచారానికి వచ్చిన రోజున కూడ మధ్యాహ్నం 12 గంటల నుండి ఆయన వెళ్ళే వరకు (3 గంటలు)విద్యుత్ సరఫరా లేదు. అంతకు ముందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా లేదు. మధ్యలో అర్ధ గంట ఇచ్చియున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా ఉన్న మున్సిపల్ పంప్‌హౌస్‌కు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. రోజు మార్చి రోజు ఇచ్చే నీరు మరింత ఆల్యసంగా ఇస్తున్నారు. ప్రస్తుతం నీటి సరఫరా రెండు రోజులు ఆలస్యంగా జరుగుతుంది. ఇక ప్రతి రోజు అప్పుడప్పుడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. శుక్రవారం చంద్రబాబునాయుడు బహిరంగ సభ ఉంది. ఇదే సమయంలో కూడ విద్యుత్ సరఫరాలో గంటల తరబడి అంతరాయం ఏర్పడింది. మాచర్ల రిటర్నింగ్ అధికారిగా సాక్షాత్తు జిల్లా జాయింట్ కలెక్టర్ మాచర్లలో ఉంటేనే ఈ పరిస్థితి ఉంది. ఇక రూరల్ పరిధిలో ఉహించలేం. పథకం ప్రకారం అంతరాయం కల్పిస్తు, ఎన్నికల రోజున కూడ అంతరాయం కల్పించేందుకు ఏమైనా కుట్ర కోణం ఉందా అనే ప్రశ్నలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. అంతరాయాలపై మీడియా ద్వారా ప్రజలకు వివరణ కూడ విద్యుత్ అధికారులు ఇవ్వటం లేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో వెబ్ కాస్టింగ్ నిర్వహణ సజావుగా జరిగేనా అన్న అనుమానం కొందరు వ్యక్తం చేస్తున్నారు. సమస్యాత్మక గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేసి ఓటింగ్ సరిగా జరగకుండా ఎవరికి వారు వారికి అనుకూలంగా జరిగేలా చూసుకునే ప్రమాదం ఉందని, ఎన్నికల అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి పోలింగ్ తేది నాడు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

దొంగోట్లకు వెబ్‌కాస్టింగ్‌తో బ్రేకు

ఒకరు రెండు చోట్ల ఓటు వేస్తే జైలుకే

ఒక వ్యక్తి రెండు చోట్ల ఓటు హక్కు వినియోగించుకుంటే జైలుకు పోయే ప్రమాదం ఉంది. మాచర్ల నియోజకవర్గాన్ని అత్యంత సమస్యాత్మకమైన నియోజకవర్గంగా గుర్తించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ పరిధిలోకి తీసుకురావటం జరిగింది. ఈ పరిస్థితులలో మాచర్ల నియోజకవర్గంలోని 299 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరుగుతుంది. వెబ్ కాస్టింగ్‌ను నియోజకవర్గ పరిధిలో, జిల్లా పరిధిలో, రాష్ట్ర పరిధిలో ఉన్నాతాధికారులు పర్యవేక్షిస్తుంటారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే వారు ఆయా పోలింగ్ కేంద్రాలలో రికార్డు అయిన మొత్తం విజువల్స్‌ను పరిశీలన చేస్తారు. సదరు వ్యక్తి రెండు చోట్ల ఓటు వేసినట్లు వెబ్ కాస్టింగ్ ద్వారా రుజువు అవుతుంది. ఇక సదరు వ్యక్తి నేరుగా జైలుకు వెళ్ళవలసి ఉంటుంది? మాచర్ల నియోజకవర్గంలో డబుల్ ఎంట్రీలు వేల సంఖ్యలో ఉన్నాయి. గ్రామాలు విడిచి టౌన్‌కు వచ్చిన వారు ఇక్కడ కూడ ఓటు పుట్టించుకున్నారు. పట్టణంలో ఒక చోట, రూరల్‌లో మరో చోట ఓటు కల్గిన వారు అత్యధిక మంది ఉన్నారు. వెబ్ కాస్టింగ్ అంశంపై చాల మందికి అవగాహన ఉండదు. తమకు రెండు చోట్ల ఓటు ఉంది, మా పార్టీకి నేను రెండు సార్లు ఓటు వేశాననే ఆనందంతో ఉంటాడే గాని తాను వెబ్ కాస్టింగ్ వలన దొరికి పోయి జైలుకు వెళ్ళతానని పాపం అతనికి తెలియదు. ఇక రాజకీయ పార్టీలే వారి కార్యకర్తలకు రెండు చోట్ల ఓటు వేస్తే జైలుకు పోతారు, ఒక చోట మాత్రమే ఓటు వేసే విధంగా కట్టడి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకు అంటే సాక్ష్యంతో దొరికన తరువాత ఆయా పార్టీలు తమ కార్యకర్తలను కాపాడుకునే రిస్క్ చేయటం కంటే ముందుస్తు జాగ్రత్త మేలు. వెబ్ కాస్టింగ్ వలన ఏజెంట్లు, పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండటం వలన రెండో సారి క్యూలైనులోకి వచ్చే వారిని వెంటనే పోలీసులకు అప్పగించే ప్రమాదం కూడ ఉంది.

Format C-1
(Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **BOLLA VEERANJANEYULU S/O. BRAHMAIAH R/o H NO : 4-47,Inumella , Ipur, Palnadu Dist., Andhra Pradesh ,Pin.522 661**

Name of Political Party: Independent
(Independent candidates should write "Independent 'here)
Name of Election: **Member of Legislative Assembly**
Name of Constituency: **99 - Vinukonda AC**

I, **Bolla Veeranjaneyulu** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offences(s)
1.	JCJC Vinukonda	Crime no 120/2019 of Ipur PS.cc no 16/2020	Pending	U/s.323 of IPC
2.	JCJC Vinukonda	Crime NO 70/2021, Of Ipur PS, C NO 232/2021	For Trail	U/s.353,506 IPC
3.	JCJC Vinukonda	Crime No 117/2023of IPur PS CC NO 43/2024.	Pending	U/s.323,324,R/w 34 of IPC

(B) Details about case of Conviction for Criminal Offences : **NIL**

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed.

In the case of election to council of state or election to legislative council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/- **Bolla Veeranjaneyulu.**

గెలుపుపై ఏవరి ధీమా వారిదే

రాజధాని నియోజకవర్గం 'తాడికొండ'లో గెలిచేదెవరో..?

ప్రజాశక్తి - తుళ్ళూరు

తాడికొండ అసెంబ్లీ నియోజక వర్గం (ఎస్సీ రిజర్వుడు) అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నియోజక వర్గంలో అమరావతి రాజధాని ఉండడంతో గెలుపును ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గెలుపు కోసం చమటోడుస్తున్నాయి. వైసిపి నుంచి మాజీ హోం మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, టిడిపి తరపున తెనాలి శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ తరపున సుశీల్ రాజా పోటీలో ఉన్నారు. సుచరిత, శ్రావణ్ కుమార్ ఇప్పటికే నియోజక వర్గం మొత్తం కలియ తిరిగారు. శ్రావణ్ కుమార్, గుంటూరు ఎంపి కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్ తరపున రాజధాని జెఎసి ఆధ్వర్యంలో రైతులు, మహిళలు ప్రచారం చేస్తున్నారు. దళిత జెఎసి నాయకులు కృష్ణానదిలో లాంచీ పై ప్రయాణం చేసి లంకల్లో ప్రచారం నిర్వహించారు. వైసిపి నుంచి సుచరితతో పాటు ఆమె భర్త, పిల్లలు ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు తమను తిరిగి అధికారంలోకి తెస్తామని వైసిపి నేతలు గట్టి నమ్మకం తో ఉన్నారు.టిడిపి మాత్రం ప్రభుత్వ వ్యతిరేకత కారణ ంగా తాము గెలిచి తీరు తామని పూర్తి నమ్మకంతో ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి మంచాల సుశీల్ రాజా విషయానికి వస్తే ఆయన పేరు ఖరారులో కొంత జాప్యం జరిగింది. అయినప్పటికీ సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి నియోజక వర్గంలో ప్రచారం చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో సిపిఎం, సిపిఐ కార్మికులు, కర్షకులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ప్రజా సమస్యలపై దీర్ఘకాల పోరాటాల వల్ల కాంగ్రెస్ కు కొంత మేర లాభం చేకూరే అవకాశం ఉంది. సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి ప్రచారం చేయడం వల్ల సుశీల్ రాజా ఓటర్లకు దగ్గర కాగలుగుతున్నారు. ఈ కారణంగా కాంగ్రెస్ కు ఓట్లు పెరిగే వీలు కలుగుతుంది. నియోజక వర్గంలో కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉంది. ఎస్సీ, ఎస్టీ, పేద,మైనారిటీ వర్గాలలో ఆదరణ ఉంది. అయితే రాష్ట్ర విభజన అనంతర పరిణామాలతో డీలాపడ్డ కాంగ్రెస్ తిరిగి క్రమేపీ బలం పుంజుకుంటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ చీఫ్ గా వైఎస్ షర్మిల నియామకంతో పాటు అమరావతి రాజధాని వ్యవహారంలో ప్రధాన పార్టీలు వైసిపి, టిడిపి అనుసరిస్తున్న వైఖరి, అమరావతి రాజధానికి ఏమాత్రం సహకరించక పోవడం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కొర్రీలు పెట్టినా బిజెపితో టిడిపి పొత్తు పెట్టుకోవడం విమర్శలకు తావిస్తోంది. రాష్ట్ర ప్రయోజనాల కన్నా రాజకీయ ప్రయోజనాల కోసమే టిడిపి, వైసిపి పని చేస్తున్నాయని వైఎస్ షర్మిల చేస్తున్న విమర్శలు ఓటర్లను ఆకట్టుకుంటున్నాయి.



మేకతోటి సుచరిత (వైసిపి)

తెనాలి శ్రావణ్‌కుమార్ (టిడిపి)

సుశీల్ రాజా (కాంగ్రెస్‌పార్టీ)

ఫిరంగిపురం వైపే అందరి చూపు..

నియోజక వర్గంలో నాలుగు మండలాలు తుళ్లూరు, తాడికొండ, మేడికొండూరు,ఫిరంగిపురం ఉన్నాయి. గత ఎన్నికల్లో వైసిపికి మేడికొండూరులో 1746 ఓట్లు, తాడికొండలో 664, ఫిరంగిపురంలో 7,556 ఓట్ల మెజారిటీ లభించగా టిడిపికి తుళ్లూరు మండలంలో 6,035 ఓట్ల మెజార్టీ వచ్చింది. సుచరిత ఫిరంగిపురంకు చెందిన వ్యక్తి కాబట్టి ఈసారి కూడా తమకు మండలంలో గతంలో కన్నా ఎక్కువ ఓట్లు వస్తాయని వైసిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు టిడిపి కూడా ఫిరంగిపురం మండలం పై ప్రత్యేక దృష్టి సారించింది. ఎక్కువ రోజులు ప్రచారం చేయడం, ఓటర్లను ముఖాముఖి కలిసి మాట్లాడటం లాంటి పనుల్లో టిడిపి నాయకులు నిమగ్నమయ్యారు. ఫిరంగిపురంలో వైసిపి మెజార్టీకి గండి కొడితే గెలుపు సులువవుతుందని టిడిపి నమ్మితోంది. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఓటర్లను ఆకట్టుకునేందుకు యత్నిస్తోంది.ఎవరు గెలుస్తారో వేచి చూడాల్సిందే..

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావులేదు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ టీం సభ్యులతో పోలింగ్ విధుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించటంలో సెక్టార్ అధికారులది కీలక పాత్ర అని, సెక్టార్ అధికారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, కేటాయించబడిన పిఓలు, ఇతర పోలింగ్ సిబ్బందితో నిరంతరం సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. బిఎల్‌ఓల ద్వారా ఓటర్ల స్లిప్‌లు పంపిణీ జరిగిందని, బిఎల్‌ఓలతో సమీక్షించి ఎక్కడైనా అందకపోతే వెంటనే పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు మౌలిక వసతులు పరిశీలించాలని, ఏ సమస్య ఉన్నా వెంటనే సంబంధిత ఏఈకి తెలియచేయాలన్నారు. నియోజక వర్గంలోని 187 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ జరుగుతుందని, అందుకు తగిన సిసి కెమెరాలు ఏర్పాట్లు సంబందిత ఏఈలు భాద్యత తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్‌కి అవసరమైన మెటీరియల్‌ను ఆదివారం ఉదయం నుండి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెక్టార్ అధికారులు మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే పిఓలు, ఏపిఓలతో సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో ఏసమస్య ఎదురైనా పరిష్కారానికి క్విక్ రియాక్షన్ టీంని జిఎంసి ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సమావేశంలో ఏఆర్‌ఓలు భీమరాజు, ప్రదీప్‌కుమార్, డిప్యూటీ కమిషనర్లు టి.వెంకటకష్ణయ్య, వెంకటలక్ష్మీ, ఎంహెచ్‌ఓ మధుసూదన్, ఈఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్

FORMAT C-1
(FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPERS, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **GOLLA SRINIVASA RAO,**
2-132, SIRIGIRIPADU, VELDURTHY, PALNADU DISTRICT.

Name of Political Party : **INDEPENDENT**
Name of Election : **APLA- GENERAL ELECTION-2024**
Name of Constituency: **101- MACHERLA**

I, **GOLLA SRINIVASA RAO** (name of candidate), a candidate for the above mentioned election, declare for public Information the following details about my Criminal antecedents.

(A) PENDING CRIMINAL CASES

Sl.No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	Judge Evening Court-2 North West	15511/2023	Pending	25(1) of payment and settlement systems ACT 2007. Delaying of Credit Card Payment of 1,51,742/-

(B) Details about cases of conviction for Criminal Offences :

Sl.No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & Punishment Imposed	Maximum Punishment
1,.	Nil	Not Applicable	Not Applicable

Sd/- **GOLLA SRINIVASA RAO**

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల అనంతరం ఈవిఎంలు భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్‌హాల్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు పనులను వేగంగా చేపట్టాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తిచేకూరి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల అనంతరం గుంటూరు తూర్పు, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ఈవియంలు భద్రపరచే స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్స్, రిసెప్షన్ సెంటర్లకు సంబంధించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజిలో ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ తర్వాత గుంటూరు తూర్పు, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ఈవియంలు భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్‌హాల్స్, రిసెప్షన్ సెంటర్లకు సంబంధించి ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. అలాగే స్టాట్యూటరీ రూమ్, అబ్జర్వర్ స్క్రూట్నీ హాల్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ఏర్పాట్లు ఉండాలని, స్ట్రాంగ్ రూమ్‌కి డబుల్ లాక్ ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఏజంట్లు, అధికారులు, సిబ్బంది రావడానికి వేర్వేరు మార్గాలు ఉండేలా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ సిసి కెమెరా డిస్‌ప్లే పాయింట్‌లు ఏర్పాటు చేయాలని, వర్షాలు వచ్చినా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పర్యటనలో డిప్యూటీ కమిషనర్ వెంకట కష్ణయ్య, ఈఈ సుందర్రామి రెడ్డి, ఎంహెచ్‌ఓ మధుసూదన్, డిఈఈ రమేష్ బాబు, ఏసిపి మురళి, ఎస్ఎస్ రాంబాబు, ఏఈ సునీల్ కుమార్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు, సర్వేయర్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

మీకోసం పోరాడతాం.. ఓటేసి గెలిపించండి

అసెంబ్లీ బ్యాలెట్‌లో 2వ నంబర్‌కు, పార్లమెంటు బ్యాలెట్‌లో 9వ నంబర్‌కు ఓటు వేసి గెలిపించాలని నాయకుల పిలుపు

ఆత్మకూరు ప్రచారంలో అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో సిపిఎం అభ్యర్థి జొన్నా శివ శంకరరావు శుక్రవారం ఉదయం విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింట తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. నిమ్మగడ్డ రామ్మోహనరావు నగర్, జగనన్న కాలని, వైఎస్ఆర్ కాలని లలో ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఎంఎల్ఏ అభ్యర్థి జొన్న శివశంకర్ లు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే అభ్యర్థులనే ఎన్నుకోవాలని కోరారు. డబ్బులకు ఆశ పడితే రాబోయే ఐదేళ్లు నరకమే నన్నారు. ఆలోచించి చట్టసభల్లో ప్రశ్నించే నేతలను ఓటర్లు ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. మంగళగిరి లో లోకేష్ సింగపూర్ గ్రాఫిక్స్ కే పరిమితం తప్పా మరొక అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. ప్రజలకు ఒరిగే సంక్షేమం ఎన్నికల తరువాత ఉండదన్నారు. చేనేత కుటుంబం అని చెబుతున్న నేతలు నేతన్నలకు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబ అభివృద్ధి మినహా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు దక్కాయన్నారు. మంగళగిరి లో తిరిగి ప్రజల పక్షాన నిలబడే కమ్యూ నిస్టులను గెలిపించి చరిత్ర ను తిరగరాయలని పిలుపునిచ్చారు. కొండమీద గ్రాఫిక్స్ చూపుతున్న లోకేష్ ను, కుటుంబ అభివృద్ధి తప్ప ప్రజల సంక్షేమం పట్టని మురుగుడు కుటుంబ అభ్యర్థిని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అభ్యర్థి జొన్న శివశంకర్ తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు డి. వెంకటరెడ్డి, మొసలి పకిరయ్య, బూరగ వెంకటేశ్వర్లు, యు. దుర్గారావు పాల్గొన్నారు

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా బ్లాక్ వేదిక తరపున మంగళగిరి అసెంబ్లీకి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ కు సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ లను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మంగళగిరి పట్టణంలోని కొండపనేని టవర్స్, పాత మంగళగిరిలో గల అపార్ట్మెంట్లో ప్రచార నిర్వహించారు. ప్రజల కోసం నిరంతరం పాడిపడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు ఎం చలపతిరావు, టి శ్రీరాములు, ఎస్ కోటేశ్వరావు, గోలి దుర్గాప్రసాద్, ఎస్ నరసింహారావు, కే ఏడుకొండలు, ఈ విజయలక్ష్మి, కే నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో ప్రచారం

ప్రాతూరులో ప్రచారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ప్రజా సమస్యల పరిష్కరించే ఎర్రజెండాకే ఓటు వేయాలని, సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు అన్నారు. శుక్రవారం ఎం టి ఎం సీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో సిపిఎం శ్రేణులు వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాల పంపిణీ చేస్తూ విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరిగాయని విమర్శిం చారు. మతోన్మాదం బిజెపి వలన దేశంలో పేదలకు దళితులకు భద్రత లేకుండా పోయింద న్నారు. దేశానికి ప్రమాదంగా మారిన బిజెపితో తెలుగుదేశం జనసేన జత కట్టాయని అన్నారు. మోడీ విధానాలను వైఎస్ఆర్సిపి తూచా తప్పకుండా రాష్ట్రంలో అమలు చేయడం ప్రజల వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీ పొత్తు, పొత్తు పార్టీ లైన తెలుగుదేశం జనసేన వైసిపి పార్టీలను రానున్న ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన అన్నారు. మంగళగిరి శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ కు కంకి, కొడవలి గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకురాలు వంకాయలపాటి శివ నాగరాణి, సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు బి ముత్యాలరావు, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ, కంచర్ల సాంబశివరావు, బత్తుల సంసోను, ఆరుమళ్ళ నాగిరెడ్డి, ఎస్.కె గన్, పల్లె భార్గవ్, సిపిఎం ప్రాతూరు గ్రామ నాయకులు బుర్ర రాజు, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో జొన్నాకు హారతులతో ఘన స్వాగతం

ప్రచారంలో మాట్లాడుతున్న వి. కృష్ణయ్య

వైసిపికి ట్రైబల్ ఫెడరేషన్ మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల్లో వైసిపికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రాంబాబు తెలిపారు. శుక్రవారం గోరంట్లలోని ఎన్‌టిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు అందరికి గిరిజనులు ఓటు వేయాలని కోరారు. గిరిజనుల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని, పథకాలు గిరిజనులకు ఎంతగానో దోహదం చేశాయన్నారు. చంద్రబాబు అబద్దపు వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో ఎన్‌టిఎఫ్ జిల్లా నాయకులు కె.శ్రీనివాసరావు, జి.వెంకటేష్, వంగా కోమలి, అంకం జ్యోతి, తదితరులు పాల్గన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

సంక్షేమ పథకాల లబ్ధిదార్లే బలం : రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సంక్షేమ పథకాల లబ్ధిదారులే వైసిపికి బలమని ఆ పార్టీ సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని పాకాలపాడు, కట్టమూరు, గోరంట్ల, గుజ్జర్లపూడి, భట్లూరు గ్రామాల్లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికలు పూర్తి కాగానే మ్యానిఫెస్టోని మాయం చేసే చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. తాను అధికారం కోసం జెండాలు, పార్టీలు, కండువాలు మార్చలేదని, ఎప్పుడూ జగన్‌కు విశ్వాస పాత్రునిగానే ఉంటానని చెప్పారు. విశ్వాస ఘాతకులను ఓడించాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 99 హామీలను అమలు చేసిన జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంను చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

యడ్లపాడులో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులో వైసిపి చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రధాన వీధుల్లో రోడ్‌షో ద్వారా ఓట్లు అభ్యర్థించారు. జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, వైసిపి మండల అధ్యక్షులు జి.శంకర్, నాయకులు యజ్ఞేశ్వరరెడ్డి, విజయ్‌కుమార్, చింతారావు, పి.ఝాన్సీ సాగర్, కె.హేమ, కీర్తి అరుణ్‌కుమార్, సయ్యద్ సుభాని పాల్గొన్నారు.

మాలల ప్రాణాలు తీసి ఇప్పుడు ఓట్లు అడుగుతారా?

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పసుపు కుంకుమ పథకాన్ని చంద్రబాబు ఇస్తే మాలల పసుపు కుంకుమలను జగన్‌మోహన్‌రెడ్డి తుడిచేశారని మాలమహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షులు గొట్టెం రత్నకుమారి విమర్శించారు. సత్తెనపల్లిలోని టిడిపి ప్రజా వేదికలో ఆమె శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. మాలలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని అమలు చేశారని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో కమ్యూనిటీ హాళ్లు నిర్మించారని చెప్పారు. వైసిపి పాలనలో మాల సామాజిక తరగతికి చెందిన సుబ్రహ్మణ్యంను వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేశారని, మాస్కులు అడిగినందుకు ఎరిచర్ల కిరణ్ కుమార్‌ను బలిగొన్నారని, మాల మహిళను ఉద్యోగం నుంచి తొలగించడాన్ని ప్రశ్నించిన ప్రభుదాస్ మీద అక్రమ కేసులు బనాయించారని అన్నారు. మాలలపై ఇన్ని దౌర్జన్యాలకు పాల్పడి ఇప్పుడు సిగ్గు లేకుండా మాలల ఓట్ల కోసం పాకులాడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మాలలంతా వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సత్తెనపల్లిలో ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. సమావేశంలో కె.సురేష్, జి.ఆశీర్వాదం, రాజశేఖర్, ఎం.రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలపై వైసిపి, టిడిపి మౌనం

- కేసులకు భయపడి, స్వార్థ ప్రయోజనాల కోసం కేంద్రాన్ని ప్రశ్నించని పార్టీలు
- ఇండియా వేదిక గెలిస్తే రాష్ట్ర అభివృద్ధికి నిధులు, పరిశ్రమలు
- పల్నాడు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేయాలి
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రానికి రావాల్సిన నిధులు, యువతకు ఉద్యోగ నియామకాల గురించి వైసిపి, టిడిపి అధినేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని, కేసులకు భయపడి మౌనంగా ఉండటమే కాకుండా కేంద్రంలోని బిజెపికి మద్దతుగానూ నిలుస్తున్నారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ విమర్శించారు. పదేళ్లపాటు ఇరు పార్టీల వారూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని, ఈ నేపథ్యంలో ఇండియా వేదిక పార్టీల గెలుపుతో రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో సిపిఎం కార్యాలయంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన నిధులు, రాజధాని, పోలవరం, ఇతర ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల స్థాపన ఇండియా వేదిక విజయంతో సాధ్యమవుతాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తరుపున నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, జిల్లాలోని ఇతర అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటేసేటప్పుడు భవిష్యత్ గురించి ఆలోచించాలని, స్వలాభం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన నాయకులకు ఓటు వేస్తే ప్రజల జీవితాలేమీ మారవని అన్నారు. దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న బిజెపి దేశానికి, రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని, కార్పొరేట్‌లకు లాభాలు చేకూర్చే అనేక విధానాలు అమలు చేసి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపిందని మండిపడ్డారు. గత ఎన్నికల్లో వైసిపి నుండి 22 మంది ఎంపీలు గెలిచినా వాఉ పార్లమెంట్‌లో రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక్కరోజైనా మాట్లాడారా? అని నిలదీశారు. ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. వైసిపి, టిడిపి జనసేన, బిజెపి అభ్యర్థులు కేవలం స్వలాభం కోసం రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. డబ్బు, మద్యంతో ఓట్లు కొనొచ్చనే నమ్మకంతో వారున్నారని, ఈ నేపథ్యంలో ప్రజల నిజమైన తీర్పు ఎలా ఉంటుందో చూపించే సమయం ఆసన్నమైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా పథకాలు ఉన్నాయని, ఆ పార్టీకి ఓటేయాలని కోరారు. ఇప్పటికే పల్నాడు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఇండియా వేదిక అభ్యర్థులు తరఫున సిపిఎం విస్తృతంగా ప్రచారం చేసిందని చెప్పారు.

న్యాయవాది, కళాకారుడు యర్రం కోటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కళాకారుడు, న్యాయవాది యర్రం కోటేశ్వరరావు (87) అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారు. పట్టణానికి చెందిన యర్రం కోటేశ్వరరావు కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కోటేశ్వరరావు భార్య డాక్టర్ స్వరాజ్యం 20 ఏళ్ల కిందటే మరణించారు. అప్పటినుండి కోటేశ్వరరావు పార్కు రోడ్డులోని తన నివాసంలోనే ఉంటున్నారు. బిఎ, ఎల్‌ఎల్‌బి చదివిన ఆయన తెలంగాణలో లా ప్రాక్టీస్ చేశారు. ఆయనతోపాటు భార్య డాక్టర్ స్వరాజ్యం కూడా వైద్యం ప్రాక్టీస్ చేశారు. స్వగ్రామమైన సత్తెనపల్లి మండలం నందిగామ వచ్చి సత్తెనపల్లిలో డాక్టర్ స్వరాజ్యం ఆసుపత్రిని స్థాపించి పేదలకు వైద్యసేవలు అందించారు. ఇక్కడే స్థిరపడ్డారు.

కోటేశ్వరరావు రంగస్థలం నటునిగా సాంఘిక నాటికలకు దర్శకత్వం వహించి మంచిపేరు తెచ్చుకున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. ఆ పార్టీలో కార్యకర్తగా, నాయకునిగా గుర్తింపు పొందారు. కోటేశ్వరరావుకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వారిని ఉన్నతమైన చదువులు చదివించి ప్రయోజకులను చేశారు. కుమారుడు విజయ్‌కుమార్ ఓ కంపెనీకి సీఈవోగా హైదరాబాదులో స్థిరపడ్డారు. కోటేశ్వరరావు భార్య మరణించిన నాటి నుండి రాజకీయాలకు, ఇతర ప్రవృత్తులకు దూరంగా ఉంటూ వచ్చారు. గురువారం హోం ఓటింగ్ ద్వారా ఆయన ఓటేశారు. భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియలు శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, ప్రముఖ న్యాయవాది, ఉషోదయ కళాపరిషత్ అధ్యక్షులు పిన్నమనేని పాములయ్య, కార్యవర్గ సభ్యులు, టిడిపి నాయకులు కన్నా నాగరాజు, ఎమ్మెస్సార్ ఆంజనేయులు, కాకతీయ కళ్యాణ మండపం నిర్వాహకులు సంజీవరావు, సూర్య టాకీస్ ఓనర్ సూర్యప్రకాశరావు, లక్ష్మీ టాకీస్ ఓనర్ వై.తిరుపతయ్య, పి.గంగయ్య చౌదరి ఉన్నారు.

ఎంతిస్తున్నారు..? ఎక్కడిస్తున్నారు..?

ప్రజాశక్తి - చిలకలూరిపేట : పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికార ప్రతిపక్ష పార్టీలు డబ్బులు పంపిణీకి సిద్ధహవుతున్నాయి. దీంతో ఏ పార్టీవారు ఎంతిస్తున్నారు.. ఎక్కడిస్తున్నారు.. అవి కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు నిద్రలు మానుకుని నిరీక్షిస్తున్నారు. ఎక్కడైనా నాయకులు ఉన్నట్లు తెలిస్తే ఏదో ఒక సాకుతో అటుగా వెళ్లి పరిశీలించుకుంటున్నారు. నాయకులెవరైనా వారిని సంప్రదిస్తే తమవద్ద ఇన్ని ఓట్లు ఉన్నాయి.. అంటూ లెక్కలు చెబుతున్నారు. గత ఎన్నికలప్పుడు ప్రధాన పార్టీలు రెండూ రూ.రెండువేల చొప్పున పంచారు. తెల్లవారు జామున ఒక పార్టీ మరో రూ.వెయ్యి పంచగా ఇదితెలిసిన ప్రత్యర్థులు కూడా పంచడానికి సిద్ధపడినా అప్పటికే తెల్లవారడంతో మిన్నకున్నారు. అప్పట్లో నాలుగు ఓట్లున్న కుటుంబం రూ.20 వేల వరకూ దక్కించుకున్నాయి. కొంత మంది ఓటర్లు సాధారణ పండగలకంటే ఓట్ల పండే నయ మని, ఆ పండగలైతే డబ్బులు ఖర్చవుతాయని, ఈ పండగైతే తమకే డబ్బులొస్తాయని లాజిక్కులు చెబుతున్నారు. సామాన్యుల వద్దకు ఏదో ఒక రూపంలో ఈ డబ్బు వెళ్లడం వల్ల తమకూ వ్యాపారాలు ఇలాంటి సమయాల్లో బాగుంటాయని బంగారం దుకాణాదార్లతోపాటు పలురకాల షాపుల వారంటున్నారు. సాధారణ రోజుల్లో కంటే ఎన్నికలప్పుడు తమ వ్యాపారం రెట్టింపుగా ఉంటుందని అంటున్నారు.

నగదు, మద్యం అక్రమ రవాణాను నిరోధించేలా తనిఖీలు

సమీక్షలో మాట్లాడుతున్న నీనానిగం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల విధులు అప్రమత్తత నిర్వహించాలని స్టాటిస్టిక్ సర్వే లైన్స్ బృందాలు, మద్యం, నగదు అక్రమ రవాణా నిరోధించే విధంగా తనిఖీలు చేపట్టాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు, విశ్రాంత ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి నీనానిగం అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎన్నికల వ్యయంపై సంబంధిత అధికారులతో గురువారం ఆమె సమీక్షించారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లలోనూ తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్, డ్రైవర్లు కూడా ప్రయాణికుల, సీట్లను, బ్యాగులను పరిశీలించాలన్నారు. బ్యాంకు యూపిఐలపై దృష్టి పెట్టాలన్నారు. అంతర్ జిల్లా చెక్‌పోస్టుల వద్ద ట్రాన్సిట్ పర్మిట్లను పరిశీలించి వాటి ఎక్స్‌పైరీ డేట్‌ను గుర్తించాలని చెప్పారు. ఫ్రీ బీస్ విషయంలో టోకెన్ల పంపిణీని నిరోధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కోరారు. మద్యం షాపుల్లో రోజువారి స్టాకును పరిశీలించాలని, అక్రమ నిల్వ, తరలింపులకు వీల్లేకుండా చూడాలని చెప్పారు. సమీక్షలో ఎన్నికల వ్యయ పరిశీలకులు సుమిత్ కుమార్, జార్జ్ జోసఫ్, గౌతమ్ పాల్గొన్నారు. తొలుత ఆమె కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌ను పరిశీలించారు.

కూటమి గెలిస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామని ఎన్‌డిఎ కూటమి తరుపున సత్తెనపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు జీవో ప్రతులను టిడిపి నాయకులతో కలిసి పట్టణంలో లక్ష్మీనారాయణ శుక్రవారం దహనం చేశారున దేశంలో ఇప్పటి వరకూ బిజెపి పాలిత రాష్ట్రాలు సహా ఏ రాష్ట్రంలోనూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయలేదని అన్నారు. ప్రజల భూములు కబ్జా చేసేందేకే జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చిందని ఆరోపించారు. ఈ చట్టం రాష్ట్రంలో గతేడాది అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్టు వైసిపి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసిందని, ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ డిసెంబర్ 29న ఉత్తుర్వులిచ్చారని తెలిపారు. భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రజల్ని ఇప్పుడు ఎన్నికల్లో మోసం చేయడం కోసం ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటా నాటకాలాడుతున్నారని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. భూ హక్కులు కాపాడుకోవాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని బిఎల్‌ఓలను తహశీల్దార్ ఉషా ఆదేశించారు. సత్తెనపల్లిలోని జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో బిఎల్‌ఓలతో శుక్రవారం సమావేశమయ్యారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, టెంట్, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు జరిగితే తక్షణం అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లొద్దని చెప్పారు.

క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో భారీ బందోబస్తు

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు మండలాలతో పాటు పట్టణంలో గుర్తించిన 52 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పరిధిలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పొన్నూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఎ.లక్ష్మీకుమారి వెల్లడించారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో దరఖాస్తు చేసుకున్న మొత్తం 2,521 పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు గాను 2,267 మంది ఉద్యోగులు,.287 హోమ్ ఓటర్లకు గాను 277 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. నియోజక వర్గ పరిధిలో ఉన్న 264 కేంద్రాల ద్వారా 2,27,135 ఓటర్లు ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ పరి ధిలో ఐదుగురు పోలింగ్ సిబ్బంది, పిఒ, ఎపిఒలతో పాటు మరో ముగ్గురు సిబ్బందిని నియమించామని, పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామని, పోలింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు మైక్రో అబ్జర్వర్ ఉంటారని వివరించారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో రాజకీయ పక్షాల నాయకులు ఉండాలని చెప్పారు. ఈ నెల 12న పొన్నూరు సెయింట్ ఆన్స్ స్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్తాయని చెప్పారు. పోలైన ఓట్ల ఇవిఎంలను నాగార్జున వర్సిటీలో భద్రపరచినట్లు, అక్కడే కౌంటింగ్ జరుగుతుందని ఆర్వో తెలిపారు.

చేబ్రోలులో 13 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి -చేబ్రోలు

మండలంలో ఏర్పాటు చేసిన 61 పోలింగ్ కేంద్రాల్లో 13 క్లిష్టమైనవిగా వున్నాయని,వీటికి అవసర మైన ఏర్పాట్లు చేయాలని కోరుతూ ఎపి సిఇఒకి వైసిపి కేంద్ర కార్యాలయం ఓ నివేదిక సమర్పించింది, పొన్నూరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి తెలిపారు. క్లిష్ట మైన పోలింగ్ స్టేషన్లుగా పేర్కొన్న వాటి వివరాలు శేకూరు పోలింగ్ స్టేషన్ హై స్కూల్ లోని - 77, ఆదర్శ ప్రైమరీ పాఠశాల పోలింగ్‌స్టేషన్ - 78, ఎంపిపి ప్రైమరీ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్ - 79, వడ్లమూడి ఉర్దూ స్కూల్లోని పోలింగ్ స్టేషన్లు - 85,86, శలపాడులో ఎంపిపి ప్రైమరీ(హెచ్ ఈ) పాఠశాలలోని - 91,92, సుద్దపల్లిలో ఎంపిపిప్రైమరీ ఉర్దూ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్ - 93, గుండవరంలోని ఎంపిపి ప్రైమరీ పాఠశాల లోని పోలింగ్ స్టేషన్లు - 115,116, గొడవర్రులోని ఎంపిపి ప్రైమరీ స్కూల్ లోని పోలీస్ స్టేషన్ - 117, ఎంపియుపి లోన్ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్లు-118, 119లను క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలుగా వున్నాయని, వాటిలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల కు సంబంధించిన ఆందోళన పరిస్థితులను, విమర్శలు సవివరంగా విశ్లేషించి వెబ కాస్టింగ్,వీడియోగ్రఫీ మొదలైన అవసం మైన ఏర్పాట్లు చేయాలని పార్టీ అభ్యర్థించిందని తెలిపారు. మొత్తం గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో 56 పోలింగ్ స్టేషన్లు ఆందోళనకరమైనవిగా వున్నాయని ఆయా పోలింగ్ కేంద్రాల నంబర్లతో సహా వినతిపత్రం సమర్పించారని, ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ సిఇఒ నుండి తమకు లేఖ వచ్చిందని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. దీనిపై పోలీసు శాఖ నుండి నివేదిక అందిన తర్వాత క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను నిర్ణయిస్తామని, కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని వివరించారు.

ఏ మేనిఫెస్టోలోనూ పేద కళాకారుల సంక్షేమం లేదు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నాటక రంగ కళాకారుల సంక్షేమాన్ని ఏ ఒక్క రాజకీయ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచకపోవడం శోచనీయమని ఎపి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) అధ్యక్షులు, సిని దర్శకులు దిలీప్ రాజా అన్నారు. స్థానిక మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కళాకారుల సంక్షేమాన్ని కోరుకునే నాయకులు కరువయ్యారని, నిరుపేద కళాకారులకు ఉపకార వేతనాలు తక్షణమే ప్రకటించాలని రాజకీయపార్టీలను డిమాండ్ చేశారు. కళాకారుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో ఏ రాజకీయపార్టీ ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. నాటక రంగం నటీనటులు, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, జముకుల కథ, భరతనాట్యం, కూచిపూడి, తోట బొమ్మలాట, బేస్ కళాకారులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. వారందరికీ ఉపకార వేతనాలు అందించాలని రాజకీయ పార్టీలను కోరారు. రిజిస్టర్ పొందిన సంస్థలు ప్రదర్శిస్తున్న నాటక కళాపరిషత్‌లకు సబ్సిడీ ప్రకటించాలని కోరారు. పేద కళాకారులకు నెలకు రూ.5 వేలు ఉపకార వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రానున్న 48 గంటల్లో తమ డిమాండ్ల స్పష్టతపై హామీ ఇచ్చిన పార్టీకే తాము ఓట్లు వేస్తామని అన్నారు. సమావేశంలో నటులు మిలటరీ ప్రసాద్, సహాయ దర్శకులు వెంకిరావణ్, ఇంటూరి విజయభాస్కర్ పాల్గొన్నారు.

'లోకేష్‌ను అసెంబ్లీకి పంపించండి'

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, అందరం కలిసి ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నందమూరి సుహాసిని పేర్కొన్నారు. నారా లోకేష్ కు మద్దతుగా మంగళగిరి రూరల్ చిన్నవడ్లపూడిలో కుటుంబసభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రోడ్ షోతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిసిల సమగ్ర సాధికారతకు వినూత్న పథకాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

బీసీల సమగ్ర సాధికారతకు వినూత్న పథకాలు రూపకల్పన చేయడానికి ఎన్నికల మేనిఫెస్టోలో హామీని ఇవ్వడంపై బిసిలు తిరిగి టిడిపి గూటికి చేరుతున్నారని ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగరేకుల వరప్రసాద్ యాదవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిలోని కళ్లం బాపిరెడ్డి కార్యా లయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో మంగళ గిరి నియోజకవర్గం నుంచి నారా లోకేష్‌ను, గుంటూరు పార్లమెంట్ నుంచి పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర రావు యాదవ్ మాట్లాడుతూ గతంలో మురుగుడు హనుమంత రావు, కాండ్రు కమల మంగళగిరికి చేసిందేమీ లేదన్నారు.

పెదపరిమిలో రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

బోరుపాలెం - హరిశ్చంద్ర పురం మధ్య రోడ్డుపై విరిగిపడిన చెట్లు

తుళ్లూరులో భారీ వర్షం

ప్రజాశక్తి - తుళ్లూరు: తుళ్లూరు పరిసర గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దాదాపు గం టకు పైగా ఉరు ములు, మెరుపులతో వర్షం కురిసింది. వర్షంతో పాటు బల మైన గాలులు వీచడంతో అక్కడక్కడ చెట్లు విరిగిపడడం, ఇళ్లపై నున్న రేకులు ఎగిరిపోవడం జరిగింది. కొన్ని చోట్ల విద్యుత్ తీగలు తెగిపడడంతో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. వర్షం కార ణంగా పల్లపు ప్రాంతాల్లోకి నీరు చేరింది. పెదపరిమిలో ప్రధాన రహదారిపై వర్షపు నీరు ప్రవహించింది.డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నీరు రోడ్ల పైకి చేరు తోందని గ్రామానికి చెందిన సరిపూడి సాంబశివరావు చెప్పారు. వర్షం తగ్గాక విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

పేదల ఇళ్లలోకి నీరు

ప్రజాశక్తి-తాడేపల్లి

శుక్రవారం కురిసిన చిన్నపాటి వర్షానికే తాడేపల్లి పట్టణంలోని సీతానగరం బోటుయార్డు వద్ద పేదల ఇళ్లలోకి వర్షం నీరు వచ్చి చేరింది. పాలకవర్గాల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా ఈ ఫొటోలు నిలుస్తాయి. పదేళ్ల కిందట టిడిపి ప్రభుత్వ హయాంలో కృష్ణా పుష్కరాల సందర్భంగా సీతానగరం రోడ్ల వెంబడి ఉన్న పేదల ఇళ్లను తొలగించారు. సిపిఎం ఇతర రాజకీయ పార్టీల ఆందోళనల కారణంగా ప్రస్తుతం బోటుయార్డు వద్ద నీట మునిగిన స్థలాలను ఒక్కొక్కరికి 40 గజాల చొప్పున కేటాయించారు. పక్కా స్థలాలు 72 గజాలు చొప్పున ఒక్కొక్కరికి ఇస్తామని అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి హామీ నిచ్చింది. ఐదు సంవత్సరాల కాలంలో ఆ పార్టీ పేదలకు ఇస్తానన్న ఇంటి స్థలం ఇవ్వలేకపోయింది. ఆ తరువాత వైసిపి ప్రభుత్వం వచ్చినా పేదల ఇళ్ల స్థలాల సమస్య వెక్కిరిస్తుంది. ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మారడంలేదని పేదలు వాపోతున్నారు. పేదల కోసం పని చేస్తామని చెప్పుకునే పాలకపార్టీలు దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. బోటు యార్డు దగ్గర ఉన్న పేదల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించాలని అనేక సార్లు బాధితులతో కలిసి సిపిఎం అధికారులకు, ప్రజాప్రతినిధులకు అర్జీలు అందజేసింది. అయినా వారిలో చలనం లేదు. పేదల కోసం పని చేసే వామపక్ష అభ్యర్థులను ఓటు అనే ఆయుధం ద్వారా గెలిపించు కోవాలని స్థానిక సిపిఎం శాఖ కార్యదర్శి కె.మేరి కోరారు.

పెదరావూరులో మనోహర్ ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ శుక్రవారం రూరల్ గ్రామం పెదరావూరులో ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ నమూనా పత్రా లను పంచారు. అలాగే, సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో కూడిన కరపత్రాలను ఇంటింటికి పంచారు.

ఎమ్మార్పీఎస్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన టిడిపి, జనసేన, బిజెపి కూటమిని గెలిపించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వి.సుధీర్ మాదిగ కోరారు. రూరల్ గ్రామం కొలకలూరులో ఆలపాటి కరుణమ్మ, సుద్దపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.

బిఎస్పీ అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి

ప్రచారంలో బిఎస్పీ అభ్యర్థులు

జనాభాలో అధిక శాతం ఉన్న బహు జనులకు అండగా ఉండే బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి తెనాలి ప్రకాష్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఐతానగర్, గంగానమ్మపేట, బాలాజిరావుపేట, రైల్వేస్టేషన్ సెంటర్, చినరావూరు ప్రాంతాల్లో ఆ పార్టీ తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి కారుమంచి సునీల్ సందీప్‌తో కలిసి ప్రకాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

అంగన్వాడి ఆయా మృతి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణం లోని బాప్టిస్ట్ పేటకు చెం దిన అంగన్వాడి ఆయా కలకోటి బాయమ్మ (56) శుక్రవారం మృతి చెందారు. బాయమ్మ భౌతికకాయానికి సిఐటియు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని, మట్టి ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని సిఐటియు నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్య దర్శి వై.నేతాజీ, సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వేముల దుర్గారావు, డి.లక్ష్మీనారాయణ, ఎస్.కోటేశ్వరావు, హేమలత పాల్గొన్నారు.

తుళ్లూరులో రైతుల ఆందోళన

వెంకటపాలెంలో కొవ్వొత్తులతో నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

వైసిపి పాలనకు చరమ గీతం పాడే సమయం త్వరలోనే ఆసన్నమవుతుందని రాజధాని రైతులు అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా భ్రష్టు పట్టించిన జగన మూటా ముల్లె సర్దుకోవాల్సిన సమయం తొందరలోనే వస్తుందన్నారు. రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొన సాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు,రైతు కూలీలు, మహి ళలు చేస్తున్న ఆందోళనలు శుక్రవారంతో 1606వ రోజుకు చేరాయి. తుళ్లూరు, వెంకటపాలెం, నెక్కల్లు, అనంతవరం తదితర గ్రామాల్లో ఆందోళనలు సాగాయి.అమరావతి వెలుగులో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు.



శివకుమార్‌ను సత్కరిస్తున్న డెకరేషన్స్, సౌండ్ సిస్టమ్ బృందం

అన్ని వర్గాలకు చేయూత

ప్రజాశక్తి-తెనాలి

ఐదేళ్ళలో అన్నివర్గాల సంక్షేమం కోరి పనిచేశామని, ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కోరారు. స్థానిక బోస్‌రోడ్డులోని నూకల రామ కోటేశ్వరరావు కల్యాణ మండపంలో వివాహ సంబంధిత డెకరేషన్స్, సౌండ్ సిస్టమ్స్, కేటరర్స్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ బృందం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ హయాంలో నియోజక వర్గంలో 27 వేల మందికి నివేశనా స్థలాలు పంపిణీ చేశామన్నారు.

ఈవీఎంలపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

టిడిపి మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్‌ని గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడలో టిడిపి తాడేపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఈవీఎంలపై అవగాహన కల్పిస్తూ టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండమెడ రమేష్ బాబు, గుండిమెడ గ్రామ టిడిపి అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, గుండిమెడ జనసేన అధ్యక్షులు జెట్టి రమేష్ , టి.డి.పి గ్రామ ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు, మహిళా అధ్యక్షురాలు నామతోటి ఝాన్సీ నాగేంద్రం పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్‌లు ఓటు హక్కును వినియోగించుకోవాలి

ట్రాన్స్ జెండర్స్‌తో జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక నరసరావుపేట గాంధీ పార్క్ వద్ద ట్రాన్స్ జెండర్లతో మాట్లాడారు. ఓటు హక్కు పై భరోసా కల్పిస్తూ వినూత్నంగా మీ ఓటుకై మా భరోసా రక్షాబంధనం కట్టి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన వారందరూ వారి ఓటుని నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. అందుకు ప్రభుత్వ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

నూరిఫాతిమాకు ముస్లిమ్ మత పెద్దల మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి గుంటూరు తూర్పు అభ్యర్థి నూరిఫాతిమా శుక్రవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 1,12 డివిజన్లలలో ఆర్‌టిసి కాలనీ, కింగ్ హోటల్ ప్రాంతాల్లో ఆమె ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను పేదప్రజందరికీ అందాయన్నారు. సంక్షేమపథకాలను నిలిపివేయాలని విడుదల చేసినవాటికి నిధులు రాకుండా టిడిపి అడ్డుకుంటుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో తమ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశామని, ఈ పథకాలు మరో ఐదేళ్లు కొనసాగిస్తామని సిఎం జగన్ ఇప్పటికే మేనిఫెస్టోను ప్రకటించారని నూరిఫాతిమా తెలిపారు. కార్పోరేటర్ కామిరెడ్డి రంగారెడ్డి , సలీం తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు స్థానిక రాజాగారి తోటలో జరిగిన ముస్లిం నాయకుల సమావేశంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై పలువురు ముస్లిం మత పెద్దలు విమర్శలు చేశారు. ముస్లిం ఉలేమాలు, జమాత్ ప్రతినిధులు తాము వైసిపికి మద్ధతు ఇస్తున్నామని నూరిఫాతిమాను గెలిపిస్తామని ప్రకటించారు. కేంద్రంలోని బిజెపి నాయకులు వద్దంటున్నా ముస్లింల 4 శాతం రిజర్వేషన్లను కొనసాగిస్తానని ధైర్యంగా చెప్తున్న సిఎం జగన్‌కు తాము మద్ధతు ఇస్తున్నామని తెలిపారు. ఎన్డీయేతో పొత్తులో ఉండి చంద్రబాబు ఆడుతున్న ఊసరవెల్లి నాటకాలకి మే 13న బుద్ధి చెప్తామని తెలిపారు. మళ్లీ గెలిచేది జగనే అని తామంతా దఢంగా విశ్వసిస్తున్నమని తెలిపారు. తామంతా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమాకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర జామియాతుల్ ఉలమా పెద్దలు ముఫ్తీ అబ్దుల్ బసిత్ ,మొహమ్మద్ ఉస్మాన్ ,హఫీజ్ సయ్యద్ ఆరిఫ్, మౌలానా ఇస్మాయిల్ మౌలానా మునవ్వర్ ముఫ్తీ అబ్దుల్ కవి తదితరులు ఉన్నారు.

స్వేచ్ఛాయుత వాతవరణంలో ఎన్నికలు నిర్వహించాలి

ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా

సమావేశంలో మాట్లాడుతున్న దీపక్ మిశ్రా, కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా, సజావుగా జరిగేలా పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా, అడిషనల్ డిజిపి ఎస్.బాగ్చీ, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్టిత్రిపాఠి, జిల్లా ఎస్పీ తుషార దూడి, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ సత్యార్ధ అనిరుద్ధ పంకజ్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మణాల్‌కుమార్‌దాస్‌తో కలసి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక పోలీసు పరిశీలకులకు వివరిస్తూ జిల్లాలో ఉన్న ఒక పార్లమెంట్ నియోజకవర్గం, ఏడు శాసన సభ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 17,91,543 మంది ఓటర్లు ఉన్నారని, 1915 పోలింగ్ బూత్‌లు వున్నాయన్నారు. వీటిలో 372 క్రిటికల్ పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని, 69 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వివిధ ప్రక్రియలను పర్యవేక్షించడానికి 17 బందాలను ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూములు , కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటును సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఎస్పీ మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా బందోబస్తు ప్రణాళికలను, అనివార్య సంఘటనలను తక్షణమే అదుపు చేయడానికి నియమించిన బృందాల గురించి వివరించారు. రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం , పోలీసు శాఖ చేపట్టిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. పక్షపాతం లేకుండా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించడం దేశానికి చేసే మంచి పని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఆవరణలోకి లోపలకు, వెలుపలకు వెళ్ళే మార్గాల వద్ద కెమెరాలతో పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలన్నారు. బైండోవర్ చేసిన వ్యక్తులను ఉదయాన్నే ఓటు వేయించి పోలీస్ స్టేషన్‌లో పోలింగ్ ముగిసే వరకు అదుపులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తరువాతే అనుమతించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని, గుమికూడి వుండ కూడదన్నారు. పోలింగ్ పూర్తి అయిన తరువాత ఈవియం లను స్ట్రాంగ్ రూములకు తరలించే కాన్వాయ్ పూర్తిగా రికార్డు అయ్యేలా పైలెట్ వాహనంపై కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. చివరి పోలింగ్ కేంద్రంలోని ఈవియంలను వాహనాల్లోకి ఎక్కించిన తర్వాత ఎక్కడా ఆపకుండా స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా, పక్షపాతంగా వ్యవహరించే అధికారులపై తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ట్రైనీ ఎస్పీ మనోజ్ హెగ్డే, ఈస్ట్ అడిషనల్ ఎస్పీ ఎస్.ఎన్.విశ్వనాధ్, అడిషనల్ ఎస్పీలు ఎ.శ్రీనివాసరావు (క్రైమ్), జి.రమణ మూర్తి (అడ్మిన్) , కె.శ్రీనివాస రావు (లా అండ్ ఆర్డర్) ఎస్డిపిఓ లు, డిఎస్పీ లు పాల్గొన్నారు.

ప్రగతినగర్, సుందరయ్య నగర్‌లో అజయ్‌కుమార్ ప్రచారం

ప్రగతి నగర్లో ఇండియా కూటమి అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

ప్రజాశక్తి - గుంటూరు : ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక ఇన్నర్ రింగురోడ్డులోని ప్రగతి నగర్, అడవితక్కెళ్లపాడులోని సుందరయ్య నగర్‌లో శుక్రవారం సిపిఎం, సిపిఐ శ్రేణులు ప్రచారం చేపట్టాయి. గుంటూరు పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మతోన్మాదనం నుండి దేశాన్ని కాపాడుకోవడానికి, రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల కోసం బిజెపిని, దాని పొత్తు పార్టీలను, తొత్తు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే వామపక్ష అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ ఎన్నికలప్పుడు దండాలు పెట్టి గెలిచాక భారాలు వేసే పార్టీలను నమ్మొద్దని, నిరంతరం ప్రజల కోసం పాటుపడే వారిని గెలిపించాలని కోరారు. జంగాల అజయ్‌కుమార్‌కు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, నాయకులు నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, షేక్ ఖాసిం షహిద్, లూథర్‌పాల్, ఆంజనేయులు, రంగా, మస్తాన్‌వలి, ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్కసుతో దాడులు చేయిస్తున్న చంద్రబాబు

ఆర్.కృష్ణయ్యపై దాడి గర్హనీయం : విడదల రజని

25, 32 డివిజన్లలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఓటమి భయంతోనే బిసి నాయకులు, మహిళలపై టిడిపి నాయకులు దాడులకు పాల్పడుతున్నారని మంత్రి విడదల రజని చెప్పారు. గుంటూరు 25,32 డివిజన్‌లలో రజిని శుక్రవారం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రజని మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై దాడులు చేయడాన్ని ఖండించారు. ఆర్.కృష్ణయ్యపై దాడి చేయడమంటే యావత్ బీసీలపై దాడులు చేసినట్టేనని పేర్కొన్నారు. ఎన్నికల్లో మహిళలు, బీసీలు చంద్రబాబుకు గుణపాఠం చెప్పి తీరుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రచారంలో మహిళలు పెద్దసంఖ్యలోపాల్గొన్నారు. పార్లమెంటుకు కిలారి రోశయ్యకు, అసెంబ్లీకి తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సీఎం జగన్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏ గ్రామానికి వెళ్లినా కనబడుతుందన్నారు. పేదలందరికీ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజలు తమకు మేలుచేసిన జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ ప్రజలకు అన్నీ తెలుసని, ఎవరికి ఓటు వేస్తే మేలు జరుగుతుందో అవగాహన ఉందని చెప్పారు. మంచి చేసే జగన్ మోహన్‌రెడ్డినే మరోసారి గెలిపించి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ గుంటూరు వెస్ట్‌లో ప్రతి డివిజన్‌లోనూ వైసిపికి ప్రజాదరణ ఉందన్నారు. మంత్రి రజిని 25వ డివిజన్ పరిధిలోని సుబ్బారెడ్డి నగర్, ఆదర్శనగర్, సాయినగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. కార్పొరేటర్ చంద్రగిరి కరుణ, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్యామలానగర్‌లోని తన నివాసంలో పలువురు టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేరినసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

అణచివేత, డబ్బే జగన్ రాజకీయం

ఇకనైనా ప్రజలు చైతన్యవంతం కావాలి

ప్రత్తిపాడులో పెమ్మసాని, రామాంజనేయుల పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అధికారంలోకి వచ్చింది మొదలు అణచివేత, డబ్బు ఈ రెండిటి ఆధారంగానే జగన్ తన రాజకీయాన్ని కొనసాగించారని ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వకుండా తీవ్రంగా ఇబ్బంది పెట్టారని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. ఎన్నికల పర్యటనలో భాగంగా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు తో కలిసి పెమ్మసాని ప్రత్తిపాడు మండలంలో శుక్రవారం పర్యటించారు. యనమదల, ఈదుల పాలెం, చినకొండ్రుపాడు, రావిపాటి వారి పాలెం, ప్రత్తిపాడు, పెదగొట్టిపాడు గ్రామాల్లో పెమ్మసాని, రామాంజనేయులు ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాలలో పెమ్మసాని, రామాంజనేయులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు నేర్పించే మంచితనమే పిల్లలు కూడా అలవర్చుకుంటారు. శత్రువైనా సరే ఎదురొచ్చినప్పుడు నవ్వుతూ నమస్కారం చేయడం భారతీయ సంప్రదాయం. కక్షలతో ఏమీ సాధించలేరని ఎంతో మంది నేతలు రుజువు చేశారని అయినా జగన్‌కు ఇప్పటికీ జ్ఞానోదయం కాలేదన్నారు. కొందరు ఉద్యోగులు ఒకటో తేదీన జీతాలు వచ్చేట్టుగా చూడమని చేసిన అభ్యర్థనను వింటే వాళ్ళ సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందన్నారు. పోలీసులను ,ఉద్యోగులను బానిసలుగా మార్చారన్నారు. ప్రకృతి సహజ సిద్ధవనరులైన ప్రాంతాల్లో బాక్సైట్, గ్రానైట్, మైనింగ్ అంటూ అక్రమ తవ్వకాలతో వైసిపి నాయకులు దోచేస్తున్నారని ఆ అవినీతి సొమ్ముతో ఓట్లను కొనుగోలు చేస్తూ, రాజకీయం చేస్తున్నారని తెలిపారు. ఇకనైనా ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. లేకపోతే ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి 120-130 స్థానాల్లో విజయం సాధించబోతుందన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్న పలు గ్రామాల్లో రహదారులు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, నిమ్మల శేషయ్య, కొర్రపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా కోర్టు ఆవరణలో పెమ్మసాని న్యాయవాదులతోసమావేశం అయ్యారు.